నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com



# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక


NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 340 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 27 గురువారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# చేయూతనివ్వండి

**హైదరాబాద్ మెట్రో ఫేజ్2కు అనుమతివ్వాలి**
**ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి**
**మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌కు నిధులు కావాలి**
**రీజినల్ రింగ్ రైల్.. డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి**
**సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి**
**ఐదు ప్రధాన అంశాలపై ప్రధాని నరేంద్రమోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతి**
**ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై ప్రధానికి వివరణ**



హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నగరనిజం): తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే వివిధ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. అయిదు ప్రధాన అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ప్రధానికి అందించారు.ప్రధాని మోదీని బుధవారం ఢిల్లీలో ఆయన అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పలువురు ఉన్నతాధికారులు కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలతో పాటు విభజన చట్టంలోని పలు అంశాలను కూడా ప్రధాని దృష్టికి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకెళ్లారు.హైదరాబాద్ మహానగరంలోని అన్ని ప్రాంతాలకు మెట్రో రైలు సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చేపడుతున్న ఫేజ్-అనుమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని సీఎం, ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు.హైదరాబాద్ నగరంలో ఫేజ్2 కింద రూ.24,269 కోట్ల అంచనాతో 76.4 కిలోమీ టర్ల పొడవైన 5 కారిడార్లను ప్రతిపాదించామని, ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు.రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూసేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.ఉత్తర భాగం తో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానం సులభతరమవుతుందని వివరించారు. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని, సముద్ర తీరరేఖలేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్‌లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డుతో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని సీఎం కోరారు.

## మూసీ అభివృద్ధికి సహకరించండి..

తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నది తో ముడిపడి ఉందని.. రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యమున్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, గుజరాత్ సబర్మతి ప్రాజెక్టు మాదిరిగా మూసీ ప్రాజెక్టు ఉంటుందని, గోదావరి నదిని మూసీతో అనుసంధానించి స్వచ్ఛమైన జలాలను అందించేందుకు 27 కొత్త మురుగునీటి శుద్ధి కేంద్రాలు మంజూరు చేయాలనిన్నారు.మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనుసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్ల ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని చెరువుల పునరుద్ధరణకు, ఫ్యూచర్‌సిటీకి ఆర్థికసాయం చేయాలని కోరారు.

## అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలి : సీఎం

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతించాలచన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి: ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్రమోదీకి రాష్ట్రంలోని ఆరు పెండింగ్ అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఒక నోట్ ఇవ్వగా.. సీఎంకు ప్రధాని మోదీ పలు సూచనలు చేశారు. 2017 నుంచి 2022 వరకు పెండింగ్ అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రధాని ఆవాస్‌యోజన గ్రామీణ పథకం తెలంగాణలో అమలు కావడం లేదని, 2025 మార్చి 31 నాటికి సర్వే పూర్తి చేసి అర్హులను గుర్తించాలని పేర్కొన్నారు.శంషాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర నిధుల కింద రూ.150 కోట్లు చెలించాలని, మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో మూడు మొబైల్ కనెక్టివిటీ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌కి విద్యుత్, వాటర్ సప్లయ్ కోసం రూ.1,365.95 కోట్లు చెల్లించాలని, తెలంగాణలో రెండు రైల్వే ప్రాజెక్టుల కోసం అటవీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని,మూడు నీటి పారుదల ప్రాజెక్టులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వాటి అంచనాలను సవరించి కేంద్రానికి పంపాలని సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ సూచించారు. పెండింగ్ ప్రాజెక్టులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనను కూడా పీఎంకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

# కానరాని జాడ

**రెండు రోజుల్లో కార్మికులను కాపాడుతాం**
**- మంత్రి ఉత్తమ్-**



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 26 (విజయక్రాంతి): ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో ఎనిమిది మంది కార్మికులు గల్లంతై సుమా రు ఐదు రోజులు కావస్తున్నా వారి జాడ లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యు లు తల్లడిల్లుతున్నారు. మంగళవారం రాత్రి ర్యాట్ హోల్ మైన్స్ రెస్క్యూ బృందం ఘట నాస్థలికి వెళ్లిన నేపథ్యంలో రెస్క్యూ టీం కార్మికులకు సైతం ఘటనాస్థలి ప్రాంతంలో కార్బన్ మోనాక్సైడ్ తీవ్రత వల్ల ఆక్సిజన్ అందక సరిగ్గా 20 నిమిషాలు కూడా ఉండలేని పరిస్థితి. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో క్షతగాత్రులైన కార్మికులు ఊపిరితో ఉండ టం కష్టతరమేనని ర్యాట్‌హోల్ మైనింగ్ రెస్క్యూటీమ్, ఎన్డీఆర్ఎఫ్ టీం సభ్యులు చెపుతున్నారు.బుధవారం సాయంత్రం మరో మారు 11 రకాల రెస్క్యూ బృందాలు సొరంగ మార్గానికి వెళ్లి గ్యాస్ కట్టర్ ద్వారా టీబీఎం మిషన్ తొలగించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు దీంతోపాటు కన్వేయర్ బెల్ట్ రిపేర్ చేసేందుకు ప్రతినిధులు సొరంగ మార్గానికి వెళ్లారు. ప్రమాదం జరిగిన దగ్గర టీబీఎం ముక్కలై, దాని విడిభాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి.దీంతో అక్కడ సహాయ చర్యలు కష్టంగా మారాయి. ఓవైపు బురద, ఇంకోవైపు సీపేజ్ వాటర్, మరోవైపు టీబీఎం ముక్కలతో అత్యంత ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. గ్యాస్ కట్టర్లను ఉపయోగించి ప్రక్రియను నిర్వహించాలనుకుంటే, ఉబికి వస్తున్న నీరు అడ్డంకిగా మారింది.

## సురక్షితంగా బయటకు తెస్తాం: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సొరంగంలోని 14వ కిలోమీటర్ వద్ద జరిగిన ప్రమాదంలో మొదటి నుంచి నీటి ఊటతోపాటు భారీ బండరాళ్లు, బురద సహాయక చర్యలు ఇబ్బం దులు కలిగిస్తున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మట్టిని, బురద ను, నీటి ఊటను తొలగించేందుకు రెస్క్యూ టీం బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నారని చెప్పారు.రెస్క్యూ టీం భద్రత విషయంలోనూ జాగ్రత్తలు పాటిస్తూ ఎదురవుతు న్న అవాంతరాలను అధిగమిస్తూ రెండు రోజుల్లోనే ఆపరేషన్ పూర్తి చేసి కార్మికులను సురక్షితంగా బయటికి తెస్తామని మంత్రి మీడియాతో అన్నారు. 14వ కిలోమీటర్ వద్ద డేంజర్ జోన్‌గా ఉన్న ప్రాంతాన్ని అత్యంత పకడ్బందీగా రెస్క్యూ ఆపరేషన్ చేసి వీలైతే టీబీఎం మిషన్‌ని గ్యాస్ కట్టర్ల ద్వారా విడిభాగాలుగా చేసి సుమారు 16 టన్నుల బరువున్న టీబీఎం మిషన్ సైతం బయటికి తీస్తామని పేర్కొన్నారు.మరోపక్క ఎనిమిది మంది కార్మికులు బురదలోనే కూరుకుపోయి సజీవ సమాధి అయి ఉంటారన్న వార్తలు పెరుగుతుండటంతో బాధిత కార్మికుల కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతున్నది.

# ప్రపంచ ఫార్మసీ నగరం

**దేశీయ ఫార్మా ఆదాయంలో 35% వాటా హైదరాబాద్‌కే**
**బల్క్‌డ్రగ్, వ్యాక్సిన్ క్యాపిటల్ భాగ్యనగరం**
**'బయో ఏషియా-2025' ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**
**'బయో ఏషియా' చరిత్రలో ఈ సదస్సు మైలురాయి: రాష్ట్రమంత్రి శ్రీధర్‌బాబు**
**టాప్-5 అంకురాలకు అవార్డులు**

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నగరనిజం): భారత ఫార్మారంగంలో తెలంగాణ కీలకపాత్ర పోషిస్తోందని, బల్క్‌డ్రగ్ క్యాపిటల్‌గా, వ్యాక్సిన్ హబ్‌గా ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా హైదరాబాద్ ఖ్యాతి గడించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ ముత్యాల నగరం మాత్రమే కాదని, ప్రపంచ ఫార్మసీ నగరంగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రుల హబ్‌గా మారిందన్నారు.అందరం కలిసి హెల్త్‌కేర్ రంగాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుదామని ఆయా దేశాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో 'బయో ఏషియా-2025' ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా బయో ఏషియా స్టాల్స్‌లో ప్రదర్శించిన టాప్-5 స్టార్టప్‌లకు అవార్డులు అందజేశారు.అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 800 ఫార్మా, బయో టెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా చేస్తున్నాయన్నారు. ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి ప్రతిభావంతులు ఆయా రంగాల్లో సత్తా చాటుతున్నారని పేర్కొన్నారు.




హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వం టివి విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయని చెప్పారు. ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.2014లో 15 బిలియన్ డాలర్లు ఉంటే, 2024 నాటికి 27.85 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు స్పష్టం చేశారు. కేంద్రం సహకారంతోనే ఈ అనూహ్య మార్పు జరిగినట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్రం ఆర్థిక సంస్కరణల వల్ల దేశం త్వరలోనే మూడో స్థానానికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూ.1.2లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు

2024లో హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగినట్లు కిషన్ రెడ్డి వివరించారు. కేంద్ర తీసుకొచ్చిన 'మెడ్‌టెక్ మిత్ర' వంటి వేదికలు ఆవిష్కర్తలకు, స్టార్టప్స్, భా గస్వామ్యపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు దోహదపడుతు న్నాయన్నారు.

## మానవ వనరులకు హబ్ తెలంగాణ: శ్రీధర్‌బాబు

తెలంగాణను మానవ వనరులకు హబ్ గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌పై తాము దృష్టి పెట్టామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మం త్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

# ఫుడ్ లైసెన్స్‌తో మందుల తయారీ!

**కేసు నమోదుచేసిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ**

హైదరాబాద్, ఫిబ్రవరి 26 (నగరనిజం) : లైసెన్సులు మాత్రం సాధారణ ఆహార పదార్థాలు తయా రు చేసేందుకు.. చేస్తున్నది మాత్రం ఔషధాల తయా రీ!. నగరంలోని ముషీరాబాద్‌లో జరుగుతున్న తంతు ఇది. వారు తయారుచేస్తున్నది కూడా నకిలీ ఔషధాలు కావడం ఇక్కడ విశేషం. ఇలాంటివారిపై డ్రగ్ కంట్రోల్ అధికారులు బుధవారం దాడులు జరిపి కేసులు నమోదు చేశారు.ఫోరా న్- ఎక్స్, ఫోలిక్ యాసిడ్, జింక్ సల్ఫేట్ పేరిట తయారుచేసిన నకిలీ ఔషధాలను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీ నం చేసుకున్నారు. ఫుడ్ ప్రొడక్ట్స్ పేరిట వీటిని తయారుచేసి విక్రయిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. చెంగిచర్లకు చెందిన మ్యాక్స్ ట్రా లేబరేటరీస్, మార్కెటింగ్ చేస్తు న్న అశోక్‌నగర్‌కు చెందిన జైవ్ ఫార్మాస్యూటికల్స్‌పై కేసులు నమోదుచేశారు.




## తప్పుడు ప్రకటనలు

షుగర్ వ్యాధిని తగ్గిస్తుందని పేర్కొంటూ పొడపత్రి పౌడర్, కిడ్నీలో రాళ్లను కరిగిస్తుందంటూ స్టోన్ గో ఆల్కలైజర్ సిరప్ లాంటి నకిలీ ఔషధాల పేరిట తప్పుడు ప్రకటనలు ఇస్తు న్న వారిపై కూడా అధికారులు దాడు లు చేసి కేసులు నమోదు చేశారు. తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తున్నారని, నిబంధనల ప్రకారం ఇది నేరమని అధికారులు తెలిపారు.హైదరాబాద్, మిర్యాలగూడ, సంగారెడ్డి జిల్లాల్లో ఈ ఔషధా లను విక్రయిస్తుండగా వీటిని స్వాధీ నం చేసుకున్నట్లు రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ డీజీ కమలాసన్ రెడ్డి తెలిపారు. వీటిని విజయవాడ, ఉత్తరాఖండ్‌లో తయారుచేస్తున్నారని బాధ్యులపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు.

# పరమశివుడి దయతో కార్మికులు క్షేమంగా రావాలి

**•మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**





మహేశ్వరం ఫిబ్రవరి 26 (నగరనిజం) :ఎస్ఎల్బిసి టన్నెల్లో చిక్కుకున్న కార్మికులు ఆ పరమశివుడి దయతో క్షేమంగా తిరిగి రావాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి కోరుకున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో కొలువైన శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కౌశిక్ రెడ్డి తో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ పండితులు ఆమెకు ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ ఆమెకు మెమెంటోస్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరమశివుడి దయతో రాష్ట్రంలో ఉన్న సమస్యలని తొలగిపోయి ప్రజలంతా సుఖ సంతోషాలతో మెలగాలని ఆమె కోరుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్, దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, కర్రోల్ల చంద్రయ్య, మునగపాటి నవీన్, స్వర్ణగంటి ఆనందం, నిమ్మగూడెం సుధీర్ గౌడ్, కాడెమోని ప్రభాకర్, పోతర్ల అంజయ్య, దుద్దు కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

నారాయణపేట, ఫిబ్రవరి 26,(నగర నిజం):మహాశివరాత్రి





సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మరికల్, ధన్వాడ, ఊట్కూర్, మక్తల్ , కృష్ణ, మండలాల్లోని గ్రామాలలో,నారాయణపేటలో మహాశివరాత్రి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా శివాలయాలలో భక్తులు శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి శివాలయాలలో భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా శివలింగానికి మంచినీరు చెరుకు రసం వివిధ రకాల పూలతో అభిషేకాలు నిర్వహించారు. కాగా 18వ మఠం లో ఉన్న శివలింగానికి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య, లిక్కి రఘు అరకంచి రవి లతోపాటు శివలింగానికి అభిషేకం చేయించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉపవాస దీక్ష విశిష్టత గురించి ఆలయ పూజారి వారికి వివరించారు.

# ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- **సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
- **ట్రాఫిక్ పోలీసులు**
- **పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట, ఫిబ్రవరి 26( నగర నిజం): నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీర్ సావర్కర్ చౌరస్తా రహదారి పై ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజులి మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు.వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు.ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు.రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు రాజు, ఆంజనేయులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం ఫిబ్రవరి 26,(నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని శ్రీ సంగమేశ్వర స్వామి వారిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే ఆలయాలకు మహర్దశ వచ్చిందని అన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో పట్టించుకోక సరైన అభివృద్ధి జరగలేదని. ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు చాలా నిధులు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు.. నాటి కాకతీయుల స్ఫూర్తితోనే నేడు దేవాలయాలకు రేవంత్ రెడ్డి పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్నారని పేర్కొన్నారు.. తీర్థాల ఆలయ అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తుందని నాగేశ్వరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి,తనగంపాడు మాజీ సర్పంచ్ కేతినేని వేణు,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాణోతు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



ఖమ్మం: ఫిబ్రవరి 26,(నగర నిజం ప్రతినిధి):నేడు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఎమ్మెల్సీ బీ ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఇవాళ ప్రత్యేక పూజలు చేశారు, దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఇవాళ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పార్టీ నాయకులతో కలిసి దేవాలయానికి వచ్చిన ఇరువురికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, తీర్థాల గ్రామ మాజీ సర్పంచ్ బాలు నాయక్ ముత్యాల వెంకటప్పారావు మరియు తదితరులు పాల్గొన్నారు

# కుంభం శివకుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి



**•బాలన్న గారి మోహన్ రెడ్డి**

నారాయణపేట,ఫిబ్రవరి 26, ( నగర నిజం ):నారాయణపేట మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని అప్పంపల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలన్న గారి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత అయిన కుంభం శివకుమార్ రెడ్డి అనేక పర్యాయాలు ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి ఓడిపోవడం జరిగిందని అందుకుగాను ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి ఎమ్మెల్సీగా ఎన్నుకొని కుంభం శివకుమార్ రెడ్డికి తగిన గౌరవం ఇవ్వాలని వ్యక్తం చేశారు.

# నేలకొండపల్లిలోని శ్రీ వైద్యనాధేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద పులిహొార,మజ్జీగ,మంచినీరు పంపిణీ




ఖమ్మం :ఫిబ్రవరి 26,(నగర నిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లాపాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా నేలకొండపల్లి మండల భక్త రామదాసు యూత్ ఆధ్వర్యంలో వైద్యనాధేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తులకి 250 కిలోల పులిహోర మజ్జిగ మంచినీరు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జెర్రిపోతుల అంజని ,సోమన బోయిన సాయి నవీన్,చావా ప్రశాంత్,లక్కం శ్యామ్,కాసాని మహేష్,రాయపూడి రోహిత్, గొలుసు పవన్,ఎర్ర శివ,జెర్రిపోతుల బాబి,ఖమ్మం భరత్,మైస సైదులు,గుండా దిలీప్ చిన్ను సాయి,రఘు,వాసు రాచకొండ అయ్యప్ప,సమీర్ కడియాల నరేష్ మదన్ యశ్వంత్ సతీష్ హర్షవర్ధన్ గ్రామ పెద్దలు దోసపాటి కల్పన వంగవీటి నాగేశ్వరరావ రేగురి వాసవి మామిడి వెంకన్న కనపర్తి కోటేశ్వరరావు లక్కం ఏడుకొండలు దేవరశెట్టి లక్ష్మణరా వు గల్లా జగన్మోహన్రావు దోసపాటి శేఖర్ రేగురి హనుమంతరావు జర్రిపోతుల సత్యనారాయణ సోమనబోయిన వెంకన్నడేగల మమత గుడిపాటి ముక్కంటి గుడి బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ శివపార్వతుల కళ్యాణ మహొత్సవం

**• ఘనంగా మాధవరం గ్రామంలో పూజలు**



నారాయణపేట,ఫిబ్రవరి 26, ( నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ శివపార్వతుల కళ్యాణ మహొత్సవం కన్నుల వైభవంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి కార్యక్రమంలో భాగంగా మాధవరం గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ శివపార్వతుల కళ్యాణ మహొత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శివ స్వాములు, శ్రీశ్రీశ్రీ శివ ఆంజనేయులు ఆలయ కమిటీ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. శివపార్వతుల కల్యాణోత్సవం సందర్భంగా సాయంత్రం శివపార్వతుల విగ్రహాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లో పూజారులు ముకుందయ్యా స్వామి, సంజీవయ్య స్వామి, సదానంద్ స్వామి, ఆనందయ్య స్వామి, సుధాకర్ రెడ్డి లక్ష్మయ్య వెంకటాద్రి, డి. వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ అమర్‌సింగ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి



మేడిపల్లి,ఫిబ్రవరి26(నగరనిజం)పీర్జాదిగూడమున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్అమర్ సింగ్ జన్మదినాన్నిపురస్కరించుకొని,ఆయన నివాసంలోనిర్వహించినజన్మదినవేడుకలలోపీర్జాదిగూడమున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ నిశాలువాతో సత్కరించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో సుదీర్ఘ కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో కొల్తూరు సాయి,నీలారపు అయిలయ్య యాదవ్, బోడిగె ఉదయ్ రాజ్ గౌడ్,జలగం శరత్ గౌడ్,ప్రశాంత్,వెంకటేష్ గౌడ్, యాసారం సాయి,శ్రీకాంత్, రవి యాదవ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ అమర్ సింగ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నసింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి, ఫిబ్రవరి26 (నగరనిజం): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్అమర్ సింగ్ జన్మదినాన్నిపురస్కరించుకొని,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డిపద్మారెడ్డిమర్యాదపూర్వకంగాకలిసి శు భాకాంక్షలుతెలియజేశారు.ఈసందర్భంగా ఆయనకుశాలువా కప్పిఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా పద్మారెడ్డిమాట్లాడుతూ.... అమర్ సింగ్ ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ.... భవిష్యత్తులో మరిన్ని విజయాలనుసాధించాలని,ఉన్నత పదవులు చేపట్టాలనిఆకాంక్షించారు.**

# భక్తుల ఓంకార నాదంతో ప్రతిధ్వనించిన వెండికొండ

- శివరాత్రి పర్వదినం నేపథ్యంలో శంషాబాద్ వెండికొండ సిద్దేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ నేతలు, దేవాదాయ శాఖ అధికారులు






రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(నగరనిజం ప్రతినిధి):మహాశివరాత్రి పర్వదిన వేడుకల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని చారిత్రక వెండి కొండ సిద్దేశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల ఓంకార నాదాలతో వెండికొండ సిద్దేశ్వర ఆలయం ప్రతిధ్వనించింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చారిత్రక వెండికొండ సిద్దేశ్వరాలయానికి విశిష్ట చరిత్ర ఉంది. బుధవారం నాడు మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా తో పాటు హైదరాబాద్ జంట నగరాల నుండి భక్తజనం వెండికొండ సిద్దేశ్వరాలయానికి పోటెత్తారు. ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ మడపతి నరేందర్ ఆధ్వర్యంలో పరమ శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మరోవైపుఉదయం ఐదు గంటల నుండే భక్తులు వేలాదిగా తరలి రావడంతో వెండికొండ పరిసర ప్రాంతాలు భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. ఉపవాస దీక్షలు బూనిన వేలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా వెండికొండ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు సిద్ధేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి గర్భగుడిలోని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నేతలతో పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తులు భారీగా తరలి రావడంతో దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు.

### • వెండికొండ ను దర్శించుకున్న ప్రముఖులు

మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, డీసీపీ జగదీశ్వర్ రెడ్డి (తెలంగాణ ట్రాన్స్ కో అధికారి), బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సోదరి తో పాటు త్రినేత్ర ఫౌండేషన్ అధ్యక్షురాలు మడపతి పరమేశ్వరి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### • వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ వేడుక

మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి వెండికొండ సిద్దేశ్వర ఆలయం ఆవరణలో శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ వేడుకలను తిలకించి భక్తులు పులకించిపోయారు. స్వామి వారి కళ్యాణం అనంతరం అగ్ని గుండాల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

### • భక్తుల్లో ఆధ్యాత్మిక భావన పెరిగింది - వెండికొండ ట్రస్టు కమిటీ చైర్మన్ మడపతి నరేందర్

గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రజల్లో ఆధ్యాత్మిక భావన బాగా పెరిగిందని శంషాబాద్ వెండికొండ సిద్దేశ్వరాలయం ట్రస్ట్ కమిటీ చైర్మన్ మడపతి నరేందర్ అభిప్రాయపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి భక్తుల సంఖ్య బాగా పెరిగిందని చెప్పారు. బుధవారం నాటి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సుమారు 50 వేల మందికి పైగా భక్తులు వెండికొండ సిద్దేశ్వరాయన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారని నరేందర్ వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# శ్రీ పార్టేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , ఫిబ్రవరి, 26,(నగర నిజం): మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్ శివాలయం లో ప్రత్యేక పూజలు, అభిషేకంలు చేసి ప్రజ్ఞాపూర్ శివాలయం కు ప్రతి ఏడాది వచ్చి ఆ మహా దేవుడికి పూజలు చేయడం జరుగుతుంది. ఇక్కడ పుట్టు లింగం ఉండడం మరియు ప్రజ్ఞాపూర్ కు పాండవులు వచ్చి మర్రి చెట్టుకింద సేదతీరడం దానిని ఇప్పటికి పాండవుల మర్రి కూడా అని పురాణాలూ పెద్దలు చెప్తూ వుంటారు అని గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ , మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆయన వెంట సీనియర్ మాజీ కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్, గుంటుకు రాజు ముదిరాజ్, మన్నే వెంకటేష్, ఎల వెంకటేష్ , ఎక్కల దేవి కనకరాజు యాదవ్ ,అందారి రమేష్ ,తుమ్మశ్రీను, తుమ్మ నర్సింలు, కుర్రే మహేందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, తుమ్మ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

# ఐదు రోజుల నుండి గుటికెడు నీరు లేక ఇబ్బందులు పడుతున్న పూలపల్లి గ్రామ ప్రజలు



- గ్రామంలో నీటి కష్టాలు ఎప్పుడు తీరెనో?
- గ్రామ పరిధిలో బోర్లు ఉన్న గ్రామానికి సరిపోని నీరు
- అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టు ఉంది....!
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రత్యేక అధికారుల పరిపాలన

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం : వేసవికాలం మొదలయ్యింది మిషన్ భగీరథ నీటి సమస్య కూడా మొదలయిందని వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబు పేట్ మండల పరిధిలో పూలపల్లి గ్రామా ప్రజల ఆరోపిస్తున్నారు. నవాబుపేట్ మండల పరిధిలోని పూలపల్లి గ్రామా ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గత ఐదు రోజుల నుండి కొన్ని గ్రామపంచాయతీ పరిధిలో నీటి సమస్య ఉన్న ప్రత్యేక అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఐదు రోజుల నుండి నీటి కొరత ఏర్పడితే గ్రామ పరిధిలో ఉన్న బోరు ద్వారా ప్రతి ఇంటికి నీరు అందించవలసింది పోయి నీటి సమస్య తీవ్రంగా ఏర్పడటంతో కొన్ని కుటుంబాలు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి పరచవలసిన అధికారులు ఆ గ్రామంలో కనీసం నీటి వసతి కూడా తీర్చలేని స్థితిలో ఆ గ్రామాలను నెట్టేయడం ఎంతవరకు సరి అయిందో అధికారులే ఆలోచించాలన్నారు. కుటుంబ జీవనంలో కొన్ని అవసరాలు లేకున్నా ఉండొచ్చు కానీ మంచినీటి సౌకర్యం లేకపోతే ఒక రోజు కూడా ఉండలేని స్థితిలో ఈ ఐదు రోజులు నీటి సమస్యను ఆయా గ్రామాలలో ఎదుర్కోవడం అంటే కత్తి మీద స్వాములగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. గ్రామ పరిధిలో బోరు ఉన్న కానీ ఒక ప్రణాళిక లేకపోవడంతో అందిన కుటుంబాలకే నీరు అందుతూ కొన్ని కుటుంబాలు ఇబ్బందులకు అవుతున్నాయని ఆరోపిస్తున్నారు. మండల పరిధిలో ప్రత్యేక అధికారులు ఉన్నా కానీ ఆయా గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడంతో గ్రామాలలోని సమస్యలు తీవ్రంగా ఏర్పడే అవకాశం ఉందన్నారు. వేసవికాలం మొదటిలోనే నీటి సమస్య ఏర్పడితే వచ్చే అసలైన వేసవికాలంలో నీటి కొరత ఎలా ఉంటదో ఊహించలేని స్థితిలో ఆయా గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నత,సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి కొరత లేకుండా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం, ఫిబ్రవరి, 26,(నగరనిజం): మహా శివరాత్రి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్ పేట భూంపల్లి మండలం శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి స్వాగతం పలికారు. శ్రీ రామలింగేశ్వర స్వామి అనుగ్రహం అందరికీ లభించాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యువత ఇంటర్న్ షిప్ పథకమును సద్వినియోగం చేసుకోవాలి

- రెండవ దశ దరఖాస్తు మార్చి 11 నుండి ప్రారంభం
- ఇంటర్న్ షిప్ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం : ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకమును యువత సద్విని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు.భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము రెండవ దశ ప్రారంభమైందని, ఈ రెండవ దశ దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పథకంలోని ముఖ్యాంశాలు ఈ ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు మరియు ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయని , 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని తెలిపా. ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలుగుతారని, ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకుంటారని అన్నారు. ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయని అన్నారు.ఇంటర్న్ షిప్ పథకానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలని , కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ పూర్తయి ఉండాలని ఆయన తెలిపారు. గత సంవత్సర కుటుంబ ఆదాయం 8 లక్షల లోపు కలిగి ఉండాలని అన్నారు. pminternship,mca.gov.inపోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ ఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్షిప్లను ఎంచుకోవాలన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖాస్తులను సమర్పించవలసిందిగా కలెక్టర్ సూచించారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. అందరం కలిసి, ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సహాయం చేద్దాం అని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఏదేని సమాచారం కోసం 1800 116090 (టోల్-ఫ్రీ) ని సంప్రదించండి లేదా ని సందర్శించాలని కలెక్టర్ సూచించారు.ఈ క్రింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తు ప్రక్రియను చాలా వివరంగా పొందవచ్చనీ తెలిపారు.

1.https://www.youtube.com/watch?vRCRUPP_wIVo0
2.https://www.youtube.com/watch?vRWrCEpQ6BzNU
3.https://www.youtube.com/watch?vRtWRODZVbhoE
4.https://www.youtube.com/watch?vR0VCbbGfEVbA

# వెండికొండ వద్ద లిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం డాక్టర్ రామరాజ్, డాక్టర్ స్మిత సారథ్యంలో భక్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన లిమ్స్ వైద్యులు

## స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన లిమ్స్ వైద్యుల బృందం




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(నగరనిజం ప్రతినిధి):మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లిమ్స్ ఆసుపత్రి వైద్యుల బృందం సామాజిక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు శంషాబాద్ లోని చారిత్రక వెండికొండ సిద్దేశ్వర ఆలయం వద్ద డాక్టర్ రామరాజు, డాక్టర్ స్మిత దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ లోని చారిత్రక వెండికొండ సిద్దేశ్వర ఆలయానికి భక్తులు వేలాధిగా తరలివచ్చారు. భక్తులు భారీగా తరలివచ్చిన నేపథ్యంలో శంషాబాద్ లోని లిమ్స్ ఆసుపత్రి అధినేత డాక్టర్ రామరాజ్, డాక్టర్ స్మిత దంపతుల ఆధ్వర్యంలో లిమ్స్ ఆస్పత్రి వైద్యుల బృందం వెండికొండ సిద్దేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు భక్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పవిత్ర మహాశివరాత్రి నాడు వెండి కొండకు తరలివచ్చే భక్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే వారిని ఆదుకోవాలనే లక్ష్యంతో తాము ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని డాక్టర్ రామరాజు, డాక్టర్ స్మిత దంపతులు ప్రకటించారు. ప్రతి ఏటా పెల్లికొండ సిద్దేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలతో పాటు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెండికొండ సిద్దేశ్వర ఆలయం వద్ద లిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

### • శివుడికి డాక్టర్ రామరాజు దంపతుల ప్రత్యేక పూజలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెల్లి కొండ సిద్ధేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన లిమ్స్ ఆసుపత్రి అధినేత డాక్టర్ రామరాజ్, డాక్టర్ స్మిత దంపతులతో పాటు ఇతర వైద్యుల బృందం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండికొండలోని గర్భగుడిలో ఉన్న శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు.



# వెండికొండలో నేతల సామాజిక సేవా

- భక్తులకు ఉచితంగా పండ్లు, మంచినీటిలు అందించిన నేతలు








రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(నగరనిజం ప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో పలువురు నేతలు శంషాబాద్ లోని వెండి కొండ సిద్దేశ్వరాలయం వద్ద సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించారు. ఉపవాస దీక్షలతో ఆలయాన్ని సందర్శించిన భక్తులకు ఉచితంగా పండ్లు, మంచినీటిని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. భారతీయ జనతా పార్టీ శంషాబాద్ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ వెండికొండ సిద్దేశ్వర ఆలయం వద్ద ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఉచితంగా మంచినీటి సదుపాయాన్ని కల్పించి దాహార్తిని తీర్చారు. వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో ఉపవాస దీక్షలతో ఆలయానికి విచ్చేసే భక్తులకు మానవతా దృక్పథంతో మంచినీటి సదుపాయాన్ని కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా కొండా పరమేష్ గౌడ్ ప్రకటించారు.

### •పండ్లు పంపిణీ చేసిన త్రినేత్ర ఫౌండేషన్ అధినేత్రి పరమేశ్వరి

మరోవైపు ఉపవాస దీక్షలతో వెండికొండ సిద్దేశ్వరాలయాన్ని సందర్శించిన భక్తులకు త్రినేత్ర ఫౌండేషన్ అధినేత్రి మడపతి పరమేశ్వరి ఉచితంగా పండ్లు, మంచినీటిని అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరమేశ్వరి ప్రజలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తాజాగా శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని భక్తులకు పండ్లు, మంచినీటి సదుపాయాన్ని కల్పించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

# చుక్కాయిపల్లి గ్రామంలో ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ కాలువలను చేపట్టిన నిర్మాణం పూర్తి చేయాలి

- బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుల డికే మాదిగ




నాగర్ కర్నూల్ జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 26 ప్రతినిధి (ఎర్రమన్న బాలరాజు) కొల్లాపూర్ నగర పంచాయతీ పరిధిలో ఉన్న చుక్కాయిపల్లి గ్రామంలో గత నెల రోజుల కిందట డ్రైనేజ్ కాలువల కోసం సదరు కాంట్రాక్టర్ తెల్ల రాళ్లపల్లి రవి జెసిబి తో కాలువలు తీసి నిర్మాణం చేపట్టకుండా నెల రోజులుగా వదిలేసిన వైనం. అయితే చుక్కాయిపల్లి పురవీధుల గుండా డ్రైనేజీ కాలువల కోసం జెసిబి తో కాలువలు తీయడం జరిగింది. కానీ ఇండ్ల మధ్యలో నుంచి కాలువలు తీయడంతో నిర్మాణం చేపట్టకపోవడంతో? ఆ కాలువ నిండా నీరు నిలువ ఉండడంతో చెరువులను తలపిస్తుంటే చోద్యం చూస్తున్న సదరు కాంట్రాక్టర్! ఈ రకంగా కాలువల నిండా మురుగునీరు చేరుకొని రాత్రి సమయాల్లో దోమల బెడద ఎక్కువ ఉండటంతో గ్రామ ప్రజలు విష జ్వరాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి, మరి సదరు కాంట్రాక్టర్ చోద్యం చూస్తున్నారా, కాలువలు తీసిన వెంటనే నిర్మాణం చేపట్టాలి గాని! ఒక నెల రోజులవుతున్న కూడా ఇంతవరకు పట్టించుకోకుండా గ్రామ ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో రెండు 3 వార్డులకు వచ్చేసి 80 లక్షలు డ్రైనేజ్ వ్యవస్థకు శాంక్షన్ చేయడం జరిగింది. అదేవిధంగా రెండో వార్డ్ లో కూడా ఇదే రకంగా జెసిబి తో కాలువలు తీసి నిర్మాణం చేపడుతుంటే మరి మూడో వార్డులో ఎందుకు చేపట్టడం లేదని? సదరు కాంట్రాక్టర్ తెల్ల రాళ్లపల్లి రవి, సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తుల తరపున డీకే మాదిగ వారిని వివరణ కోరారు. రెండో వార్డులో బీసీ నాయకులు సత్వరమే నిర్మాణం చేపడుతుంటే మరి మూడో వార్డులో ఎందుకు నిర్మాణం చేపట్టడం లేదు. ఎందుకంటే దళితులు దళిత కాలనీలో మమ్మల్ని అడిగే వారు ఎవరూ లేరని ధీమాతో ఉన్న కాంట్రాక్టర్!మరియు ఈ రకంగా పురవీధుల గుండా కాలువలు తీసి ఆ కాలువల్లో మురుగు నీరు చేరుకుంటే, కనీసం ముసలి ముతక వాళ్ళు ఆ కాలువ నుంచి రోడ్డును దాటాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఈ యొక్క సమస్య ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా చేపడతారని కాంట్రాక్టర్ కి చుక్కలపల్లి గ్రామం ప్రజల నుండి కాంట్రాక్టర్ కి విజ్ఞప్తి డీకే మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.

# బంగారం కోసం వృద్ధురాలి హత్య

- హత్య కేసును చేదించిన పోలీసులు
- వివరాలను వెల్లడించిన వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం : బంగారం కోసం వృద్ధురాలిని హత్య చేసిన కేసును వికారాబాద్ పోలీసులు చేదించారు.వికారాబాద్ జిల్లా కోట్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం అర్ధరాత్రి అదే గ్రామానికి చెందిన వినోద అనే వృద్ధురాలును చంపేసి వాళ్ళ ఇంట్లోనే ఉన్న బావిలో పడేశారు.అదే గ్రామానికి చెందిన రాజు, నర్సింలు, షఫీ యుద్దీన్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి అర్ధరాత్రి ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న బంగారం, 21000/- రూపాయలు చోరీ చేసి బయటికి వెళ్లే సమయంలో వినోద అనే వృద్ధురాలి నిద్రలోనుంచి లేచి ఆ ముగ్గురిని చూసి అరిచింది. వారు చోరీ చేసిన విషయాలు బయటకు చెప్తదని భావించిన ఆ ముగ్గురు వృద్ధురాలును ఇంట్లోనే చంపేసి, ఎవరు గుర్తుపట్టకుండా ఇంట్లోనే ఉన్న బావిలో పడేశారు మరియు ఇంట్లో ఉన్న బీరువాను తగలబెట్టేశారు .అదే గ్రామానికి చెందిన కొంతమంది ఈ ముగ్గురు వినోద ఇంటి చుట్టూ అర్ధరాత్రి తిరిగారు అనే సమాచారం పోలీసులకు తెల్పడంతో పోలీసులు చాలా చకచక్యంగా ముగ్గురును అరెస్ట్ చేసి విచారించగా వృద్ధురాలు వినోద ను తామే డబ్బు, బంగారం కోసం హత్య చేసినట్టు ఒప్పుకున్నారు. మృతురాలి కుమార్తె విమలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి ఈరోజు మీడియా ముందు ప్రవేశపెట్టారు.బంగారు లాకెట్, 21,000 రూపాయలు వారినుండి స్వాధీనం చేసుకున్నారు.

# కందూర్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు




- ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి

వనపర్తి జిల్లా : నగర నిజం ఫిబ్రవరి 26 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు) వనపర్తి నియోజకవర్గం లో శివరాత్రి పర్వదినం సందర్భంగా వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి గారు బుధవారం నాడు అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలో గల స్వయంభు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాశస్తం ఉందని, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కందూరుకు మరో చరిత్ర ఉందని ఇక్కడ ఉన్న కల్ప వృక్షాలు మరెక్కడా లేవని ఆయన అన్నారు అనంతరం కొత్తకోట మండలం కానాయిపల్లి గ్రామంలో కోటి లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం రోజున కోటిలింగేశ్వర స్వామి నీ పూజిస్తే శుభం చేరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఆయనతోపాటు కార్యకర్తలు గ్రామ ప్రజలు అభిమానులు పలువురు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ పట్టణంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

- శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు
- భక్తజనంతో పోటెత్తిన శైవ క్షేత్రాలు




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 ::: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో ఘనంగా మహా శివరాత్రి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ప్రజలు, శివ భక్తులు, జరుపుకున్నారు.మహా శివరాత్రి సందర్భంగా తాండూర్ పట్టణంలోని పాత తాండూర్ కోటేశ్వర దేవాలయం, భావిగి భద్రేశ్వర దేవాలయం, అంతారం తండా భూకైలాస్ దేవాలయం, అంతప్పబావి శివాలయం, చెరువెంటి శివాలయం, మార్కండేయ దేవాలయం తదితర శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్నా, పెద్ద, కుటుంబ సభ్యులు అందరూ తరలివచ్చి శివాలయాల్లో వెలసిన శివలింగానికి, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి ప్రీతిపాత్రమైన బిల్వ పత్రాలు,బిల్వ కాయలు, కొల్లేంగ పువ్వులు సమర్పించుకున్నారు.మహా శివరాత్రి సందర్భంగా దేవదేవుడైన పరమశివున్ని దర్శించుకునేందుకు ఆలయాలకు వేలాధిగా భక్తులు తరలిరావడంతో శైవ క్షేత్రాలన్నీ కిట కిటలాడాయయి. ఉపవాస దీక్షలు చేపట్టిన శివభక్తులు సాయంత్రం వేళ శివున్ని దర్శించుకుని పండ్లు,ఫలహారాలు తీసుకుని దీక్షలను విరమించారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో కుంభమేళా భక్తుల ఆందోళన

- హైదరాబాద్ వారణాసి వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం ఆలస్యం
- గంటల తరబడి విమానాశ్రయంలో పడిగాపులు కాసిన ప్రయాణికులు
- ఎయిర్ లైన్స్ అధికారులతో ప్రయాణికుల వాగ్వాదం, ఆందోళన





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(నగరనిజం ప్రతినిధి):చివరి రోజుల కుంభమేళా కు హాజరై గంగా స్నానం చేయాలనుకున్న నగరవాసులకు శంషాబాద్ విమానాశ్రయంలో చుక్కెదురయింది. హైదరాబాద్ నుండి వారణాసి వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం సాంకేతిక కారణాలతో రద్దు కావడంతో గంటల తరబడి నిరీక్షించిన ప్రయాణికులు.... సంబంధిత ఎయిర్ లైన్స్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో బుధవారం నాడు చోటుచేసుకుని. ప్రయాణికుల కథనం ప్రకారం.... హైదరాబాద్ జంట నగరాలకు చెందిన ప్రయాణికులు కొందరు కుంభమేళాకు వెళ్లేందుకై స్పైస్ విమానంలో టికెట్లు బుక్ చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఉదయం 9 గంటలకు విమానం బయలుదేరాల్సి ఉండడంతో వారంతా నిర్ణీత సమయానికి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అయితే విమానం బయలుదేరాల్సిన సమయానికి కూడా సంబంధిత ఎయిర్ లైన్స్ సిబ్బంది బోర్డింగ్ పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల తరబడి విమానాశ్రయంలో పడిగాపులు కాసినప్పటికీ విమానం వారణాసి వెళ్తుందా, లేదా అనే విషయంలో స్పైస్ జెట్ ఎయిర్ లైన్స్ సిబ్బంది క్లారిటీ ఇవ్వకపోవడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. కుంభమేళా కు బుధవారం చివరి రోజు కావడంతో త్రివేణి సంఘంలో స్నానాలు ఆచరించాలని టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురయింది. గంటల తరబడి నిరీక్షించిన ప్రయాణికులు ఓపిక నశించి పోవడంతో స్పైస్ జెట్ ఎయిర్ లైన్స్ సిబ్బంది వైఖరిని నిరసిస్తూ విమానాశ్రయంలో ఆందోళనకు దిగారు. ప్రయాణికుల్లో షుగర్ పేషెంట్లు ఉన్నారని, గంటల తరబడి విమానాశ్రయంలో వేచి ఉన్నప్పటికీ కనీసం మంచినీళ్లు ఇచ్చే దిక్కు లేదని ఎయిర్ లైన్స్ సిబ్బందితో ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. వేలకు వేలు చెల్లించి రాను, పోను విమాన టికెట్లు కొనుగోలు చేశామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము విమానం టికెట్ల కోసం పెట్టిన డబ్బులకు రెండింతలు తిరిగి చెల్లించాలంటూ కొందరు ప్రయాణికులు ఎయిర్ లైన్స్ అధికారులను డిమాండ్ చేశారు.దీంతో శంషాబాద్ ఎయిర్పోర్టులో గందరగోళం నెలకొంది.

# తాండూర్ పట్టణంలోని శైవక్షేత్రాలన్నీ దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని పాత తాండూర్ కోటేశ్వర దేవాలయం, భూ కైలాస్, బసవేశ్వర నగర్లోని చేరువేంటి ఈశ్వరుడి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గ ప్రజలపై పరమశివుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, శివలింగానికి హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించి,పరమశివుడి కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తమరావు, వాలి శాంత్ కుమార్, బీర్కోడ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆ పరమేశ్వని కరుణా కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 26::: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని "మహాశివరాత్రి" పర్వాదినం సందర్భంగా అంతారం తాండ భూకైలాస్ లో ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలో నిర్వహించిన శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మహారాష్ట్ర మంత్రివర్యులు సంజయ్ రాథోడ్ తో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గ ప్రజలపై ఆ పరమశివుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర మంత్రివర్యులు సంధ్యారాథోడ్, వాసు పవార్, శంకర్ పవార్ సీనియర్ నాయకులు ధారాసింగ్, మురళి కృష్ణ గౌడ్, ప్రభాకర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# నేడు చేగురు ఉమ్మడి గ్రామానికి ఎమ్మెల్యే రాక

షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం నందిగామ మండలంలోని బుగ్గోనిగూడ గ్రామంలో మహిళ సమాఖ్య భవనం, బండొనిగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల చెగూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ లో సి. ఆర్.ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరి అయిన సీసీ రోడ్డు పనుల వెంకమ్మ గూడ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం మరియు సి. ఆర్.ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరి అయిన సీసీ రోడ్డు పనుల ప్రారంభించినట్లు తెలిపిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## అమ్మపల్లి శివాలయంలో గడ్డం శేఖర్ యాదవ్ ప్రత్యేక పూజలు



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(నగరనిజం ప్రతినిధి):మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని అమ్మపల్లి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఈ మేరకు బుధవారం నాడు అమ్మపల్లి ఆలయం లోని శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు శివలింగానికి అభిషేకం నిర్వహించి ఉపవాస దీక్ష విరమించారు. పరమశివుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని గడ్డం శేఖర్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన శంషాబాద్ మండల ప్రజల తో పాటు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, సతీమణి లక్ష్మీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం మహాశివరాత్రి సందర్భంగా ఫరూక్ నగర్ మండలం రామేశ్వరం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి అభిషేకం, శ్రీ పార్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, సతీమణి లక్ష్మీ నవీన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలలో మహాశివరాత్రి పర్వదినానికి ప్రత్యేకత ఉందని, ఈ రోజున శివనామ స్మరణ చేస్తే సకల శుభాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. శివుడు అంటేనే జ్ఞాన, దయ స్వరూపుడని, ప్రత్యేక పర్వదినం రోజున పరమేశ్వరుని కొలుస్తే మంచి జరుగుతుందని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మోసవాణి ప్రత్యేక అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం సంతోషకరమని, సకలజనులు జాతర ఉత్సవాలలో పాల్గొని స్వామివారి కృపను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ కాట్న మాధవి రవీందర్ రాయికల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,మరియు జనార్దన్ గౌడ్,మాసగళ్ల యాదయ్య, వెంకటేష్, విష్ణు గౌడ్,రామేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు,యాదయ్య మరియు బిఆర్ఎస్ యువ నాయకులు దినేష్, శివా చారి, సుధీర్,గుట్ట రాజు, అనుమరి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణకు అభినందనలు తెలిపిన జెల్లపల్లి నరేందర్

- వర్గీకరణ లక్ష్యాన్ని సాధించడం పట్ల హర్షం
- పద్మశ్రీ అవార్డు దక్కడంతో మందకృష్ణకు అభినందనలు తెలిపిన జెల్లపల్లి నరేందర్



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(నగరనిజం ప్రతినిధి):మూడు దశాబ్దాల ఉద్యమం ఫలితంగా వర్గీకరణ లక్ష్యాన్ని సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ అభినందనలు తెలిపారు. మరోవైపు దళిత ఉద్యమ నేత మందకృష్ణ మాదిగకు కేంద్రం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ తో కలిసి మందకృష్ణ మాదిగను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్. వర్గీకరణ సాధన కోసం మూడు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం సాగించిన మందకృష్ణ మాదిగ కు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. మాదిగల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని నరేందర్ పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వం వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తుందని నరేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్గీకరణ లక్ష్యాన్ని సాధించినందుకు ఆయన మందకృష్ణకు అభినందనలు తెలిపారు.మరోవైపు దళిత సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు కేంద్రం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల నరేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు దళిత బిడ్డకు లభించిన గౌరవంగా ఆయన అభివర్ణించారు.

## మహాశివరాత్రి సందర్భంగా రామేశ్వరం ఆలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సతీమణి అనురాధ దంపతులు నందిగామ మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్



**షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం ఉత్తర రామేశ్వరం గా పేరుందిన రామేశ్వరం దేవాలయంలో బుధవారం అభిషేక ప్రియుడు శివుడికి షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్-అనురాధ దంపతులతో కలిసి నందిగామ మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. లోక కళ్యాణం కోసం అవతరించిన త్రినేత్రుడి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలని లింగరూపంలో ఉన్న శివుడికి అభిషేకం చేశారు.**

## మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు షాద్నగర్ నియోజకవర్గం ప్రజలకు షాద్ నగర్ బీఆర్ఎస్ యువనాయకులు నాయకులు కేశంపేట్ మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన మీడియా ప్రకటన విడుదల చేశారు. ప్రజలు ఆ మహా శివుడి దయతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ మహాదేవుని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలకు రైతులకు అధికారులకు అనధికారులకు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు ఆయన పేరుపేరునా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్ననాటి స్నేహితులతో శ్రీ కోటేశ్వర దేవాలయ లక్ష దీపార్చన కార్యక్రమంలో పాల్గొన్న నగర నిజం రిపోర్టర్





నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని పాత తాండూర్ శ్రీ కోటేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా లక్ష దీపార్చన కార్యక్రమంలోశ్రీ కోటేశ్వర ఉన్నత పాఠశాలలో చదువుకున్నటువంటి నగర నిజం రిపోర్టర్ నీరటి రామలింగం చిన్ననాటి స్నేహితులు గాండ్ల జగదీశ్వర్, పకీరప్ప, నర్సింలు, కిరణ్ లతో కలిసి పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా భ్రమరాంబిక మల్లికార్జున శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని నందిగామ మండల పరిధిలోని చేగురు ఉమ్మడి వెంకమ్మగూడ గ్రామంలో భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్, ఈ మేరకు బుధవారం నాడు భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం లోని శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్ష విరమించారు. పరమశివుడి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన చేగూర్ ఉమ్మడి గ్రామ ప్రజల తో పాటు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుయ్యని ఫ్యామిలీ, బ్రదర్స్ పాల్గొన్నారు.

## కాశిశ్వర దేవాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు పాల్గొన్న మాజీ గూడూరు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు







షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని గూడూరు గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో కాశిశ్వర దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా దేవాలయంలో రుద్ర హెూమం, దేవతలకు అభిషేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. గ్రామస్తులు ప్రముఖులు ఈ వేడుకల్లో హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తయ్య, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వైస్ చైర్మన్ పద్మారావు, మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, మాజీ వర్డు సభ్యులు పెండ్లిమడుగు రవీందర్ గౌడ్, పెండ్లిమడుగు లింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, నాయకులు మల్లేష్, రాజు, యాదయ్య, గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్బంగా వనదుర్గభవని మాతకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పణ





మెదక్ బ్యూరో / నగర నిజం 26 ఫిబ్రవరి-2025ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్బంగా వనదుర్గభవని మాతకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు..ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటుచేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి గారు తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు.. ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.నేడు అమ్మవారి ఆలయంలో శివరాత్రి జాగారాలు, పూజలురాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అని తెలిపారు.భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారని వివరించారు. వీరంతా వనదుర్గ గుడి ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద బస చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, బస్సులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, భక్తులకు త్వరగా దర్శనం కల్గించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొంది. అని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు.ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది. నేడు మహాశివరాత్రి, రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాలు ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు.ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంపు, గజ ఈతగళ్లు ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాంమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మ కుమారీస్ సంస్థ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు మన సమాజానికి ఎంతో అవసరం

- ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 26:ధర్మం, నీతి, శాంతి, ప్రేమ వంటి సద్గుణాలను అభివృద్ధి చేయడంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమైనది అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మహా శివరాత్రి పర్వదినాన జరిగే ఈ ఉత్సవం ఒక పవిత్రమైన కార్యక్రమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు గర్వకారణం. బ్రహ్మ కుమారీస్ సంస్థ చేస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలు నిజంగా ప్రశంసనీయం. మనం శివుని ఆశీస్సులతో మన జీవితాలను ధర్మమార్గంలో నడిపించాలని కోరుకుంటూ, అందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు" తెలియజేసాడు.ఈ కార్యక్రమం లో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తో పాటు పి. లక్ష్మారెడ్డి, ప్రభాకర్ గౌడ్, రొంపల్లి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాత తాండూర్శ్రీ వెంకటేశ్వర,శ్రీ రామలింగేశ్వర దేవాలయంలోశ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవం



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 26::: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని పాత తాండూర్ శ్రీ వెంకటేశ్వర రామలింగేశ్వర దేవాలయంలో పార్వతి పరమేశ్వర కళ్యాణ మహెూత్సవంనిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహెూత్సవానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ ఆచార్య పరమానంద గిరి స్వామి (కాశీ పీఠాధిపతులు, వారణాసి, అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు పాల్గొని ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాత్రి 8 గంటలకు హనుమాన్ దేవాలయం నుండి ఎదుర్కోలు, 10 గంటలకు పార్వతీ పరమేశ్వరులకు అభిషేకం, రాత్రి 11:49 నిమిషాలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, అనంతరం భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తర్వాత పల్లకి సేవ కార్యక్రమం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత తాండూర్ పుర ప్రముఖులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహెూత్సవాన్ని విజయవంతం చేశారని శ్రీ వెంకటేశ్వర, రామలింగేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు తెలియజేశారు.

# జన్వాడలో ఘనంగా శివరాత్రి మహోత్సవాలు

- భక్తులతో కిక్కిరిసిన రామాలయం
- మహా శివుడికి భక్తుల రుద్రాభిషేకం





శంకర్ పల్లి/నగర నిజం: శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో శివరాత్రి మహోత్సవాలు అంగరంగవైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామునుంచే శ్రీ ఉమా మహేశ్వర అభయాంజనేయ లక్ష్మణ సీతా సహిత రామచంద్ర స్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం 5:30 గంటల నుంచి మహా శివుడికి మహా లఘున్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాత్రి 8:30 గంటల వరకు జరిగింది. రాత్రి 8 గంటల నుంచి పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమంతో మహా శివరాత్రి జాగరణ చేశారు. అనంతరం 1008 మట్టి లింగాల లింగోద్భవ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఉపవాస దీక్షలు విరమించారు. శ్రీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిపారు. గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవతం చేశారు

### • మహా శివరాత్రి విశిష్టత

మహాశివరాత్రి హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండగ. ఇది శివ, పార్వతుల వివాహం జరిగిన రోజు. ఈ రోజు రాత్రి శివుడు తాండవం చేసే రోజు. హిందువుల క్యాలెండరులో ప్రతి నెలలో వచ్చే శివరాత్రిని మాస శివరాత్రి అంటారు. కానీ శీతాకాలం చివర్లో వేసవి కాలం ముందు వచ్చే మాఘ మాసంలో (ఫిబ్రవరి లేదా మార్చి) వచ్చే 13 లేదా 14 వ రోజుని మహాశివరాత్రి అంటారు.



## ఎస్‌బిపల్లి గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్ దంపతులు



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని ఎస్ బి పల్లి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఎస్ బి పల్లి గ్రామంలో రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎస్ బి పల్లి గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగారం సురేష్ గౌడ్, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివుని ఆశీస్సులతో ప్రజలంతా సల్లంగుండాలి

- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- నందీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26 ( నగరనిజం) : మహాశివుని ఆశీస్సులతో ప్రజలంతా సల్లం గుండాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామలో నిర్వహిస్తున్న శ్రీ నందీశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాశివుడిని దర్శించుకొని లింగాఅభిషేకం, అర్చన చేశారు. అలాగే గ్రామంలోని పురాతన శ్రీ సిద్ధేశ్వ రామాలయాన్ని బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డితో కలిసి సందర్శించి శివుడికి ప్రత్యేక పూజలు, కార్చనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొంగుబంగారమై భక్తుల కోర్కెలు తీర్చే పరమశివుడిపూజ ఎంతో విశిష్టమైనదని అన్నారు. పవిత్రమైన శివరాత్రి రోజున స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనించడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోని సన్మార్గంలో నడవాలని సూచించారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో నందీశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గునగల్ గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉదయశ్రీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కు నర్సింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, ముత్యాల రాజశేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేగూర్ గ్రామ శివాలయం నుంచి భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వరకు పల్లకి సేవ



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా చేగూర్ శివాలయం నుంచి భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వరకు పల్లకి సేవ వైభవంగా నిర్వహించిన పూజారులు శివానందం మల్లికార్జున్, మరియు గ్రామస్తులు ధరూర్ శ్రీశైలం , కోమటి లక్ష్మయ్య శెట్టి, ధరూర్ రాజు, బుచ్చిలింగం, మంచనపల్లి లింగమయ్య గౌడ్, శివ రాజా, బంటారం నరసింహ గౌడ్, చంద్రమౌళి, వడ్ల శేఖర్ చారి, చేగూరి వినోద్, ఆవుల బుగ్గేష్, వడ్ల లక్ష్మయ్య చారి, మంగలి మోహన్, మంగలి రాజు, భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు కాశ్రీ విశ్వనాథ్ శివాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని జె గోవర్ధన్ గౌడ్, అభినందించిన సీఐ నరసింహారావు,



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కాశ్రీ విశ్వనాథ్ శివాలయంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలిపిన జండగూడెం గోవర్ధన్ గౌడ్ నేరాలను అదుపు చేసినందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన కొత్తూరు సీఐ నరసింహారావు, వెంబడే స్పందించి జె గోవర్ధన్ గౌడ్, ను అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సిఐ నరసింహారావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై మురళి గౌడ్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## : కుంభమేళా లో గంగా స్నానం చేసిన గడ్డం శేఖర్ యాదవ్

**కాంగ్రెస్ నేతలతో కలిసి త్రివేణి సంగమానికి వెళ్లిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్**





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26(నగరనిజం ప్రతినిధి):చారిత్రక మహా కుంభమేళాను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభ మేళా చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్ఖూడ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి మహా కుంభమేళాకు తరలి వెళ్లారు. ఈ మేరకు బుధవారం రాత్రి త్రివేణి సంగమంలో శేఖర్ యాదవ్ తో పాటు ఇతర నేతలు గంగా స్నానం ఆచరించారు. ఈ మేరకు గంగమ్మ తల్లికి హారతి పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గడ్డం శేఖర్ యాదవ్.... చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో మహా కుంభమేళాకు 60 కోట్లకు పైగా భక్త జనం రావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. మహా కుంభమేళాను దర్శించి పవిత్ర త్రివేణి సంగమం లో స్నానం చేయడం జీవితంలో మధురానుభూతిని మిగులుస్తుందని చెప్పారు.



## పాత తాండూర్ శ్రీ కోటేశ్వర దేవాలయంలో వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

**శివ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం**












నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 26 ::: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని పాత తాండూర్ లో స్వయంభూగా వెలసిన ఆ పరమేశ్వరుడు శ్రీ కోటేశ్వరునిగా లింగ రూపంలో భక్తులకు దర్శనమిస్తూ ఎంతో ప్రఖ్యాతిగాంచిన శ్రీ కోటేశ్వర దేవాలయంగా విరాసిల్లుతున్నది. ఈ దేవాలయంలో భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేయడం ద్వారా సకల తప్పొప్పులు, చేసిన పాపాలు తొలగిపోతాయనిప్రతీక. ఈ కార్యక్రమంలో పాత తాండూర్ ప్రజలు, భక్తులు, చిన్నపిల్లలు మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న చైతన్యపురి డివిజన్,బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



చైతన్యపురి/నగరనిజం, ప్రతినిధి :మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా చైతన్యపురి డివిజన్ లోని ఫణిగిరి కాలనీలోని కుసగుండ్ల లక్ష్మినరసింహ స్వామి గుడి సమీపంలో మూసిలో వెలసిన శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ ,ఆ పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అన్నారు. డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, అలాగే భవాని నగర్ లోని భవాని మాత గుడిలోని శివలింగానికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,లక్ష్మి నరసింహ స్వామి ఆలయ చైర్మన్ కృష్ణా రెడ్డి, కాలనీ అధ్యక్షులు అజయ్,సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, కాలనీ సభ్యులు ప్రభు,బిఆర్ఎస్ నాయకులు కృష్ణ,మిత్రులు కళ్యాణ్, ప్రవీణ్,యువనాయకులు నవీన్, గణేష్, డేవిడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం ఖాయం





### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
### బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలి

మొయినాబాద్, ఫిబ్రవరి 26 (నగర నిజం ) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోబీఆర్ఎస్ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని, గెలుపే లక్ష్యంగా కలిసి పని చేయాలని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారిగా మండల నాయకులతో కలిసి బుధవారం నగరంలోని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేశారు. అదే విధంగా మహాశివరాత్రి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టుదలతో పని చేసినప్పుడు అన్ని ఎన్నికల్లో మనదే గెలుపు ఉంటుందని సూచించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రజలు గెలుపు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అందరూ పట్టుదలతో కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు ముదిగొండ శ్రీహరియాదవ్, ముదిగొండ రవియాదవ్, మక్తాల సురేందర్ గౌడ్, శ్రీరామ్ నగర్ కృష్ణారెడ్డి, పరమేష్, ప్రసాద్, జెల్లల మల్లేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా కుంభమేళ అమృత స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉంది

### మహా కుంభమేళాలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి
### ప్రయాగ్ రాజ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రంధాలయ చైర్మన్ దంపతులు





మొయినాబాద్ ఫిబ్రవరి26(నగరనిజం) :రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ప్రయాగ్ రాజ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక మహా కుంభమేళాను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభ మేళా చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు బుధవారం రాత్రి త్రివేణి సంగమంలో గంగా స్నానం ఆచరించారు. ఈ మేరకు గంగమ్మ తల్లికి హారతి పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో మహా కుంభమేళాకు 60 కోట్లకు పైగా భక్త జనం రావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. మహా కుంభమేళాను దర్శించి పవిత్ర త్రివేణి సంగమం లో స్నానం చేయడం జీవితంలో మధురానుభూతిని మిగులుస్తుందని చెప్పారు.మహా కుంభమేళా అద్భుతమైన,. త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు ప్రయాగ్ రాజ్ త్రివేణీ సంగమ స్థలి వద్ద అమృత స్నానం ఆచరించారు బుధవారం కుంభమేళా ప్రాంగణానికి చేరుకున్న అనంతరం అందరూ కలిసి అరెయిల్ ఘాట్ నుంచి పడవలో గంగ, యమున, సరస్వతి కలిసే త్రివేణీ సంగమం వద్దకు వెళ్లారు. అక్కడ కుటుంబ సభ్యులతో కలిసి మంత్రోచ్చరణల నడుమ పుణ్య స్నానం ఆచరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహా కుంభమేళా 4 ఏళ్లకు అర్ధ కుంభమేళా 6 ఏళ్లకుపూర్ణ కుంభమేళా 12 ఏళ్లకు మహా కుంభమేళా144 ఏళ్లకు 850 ఏళ్ల క్రితం ఆది శంకరాచార్యులు కుంభమేళాను ప్రారంభించారని దేశంలో 4చోట్ల మాత్రమే ఈ కుంభమేళా జరుగుతుందని 1 ప్రయాగ్ రాజ్,2 హరిద్వార్ 3 ఉజ్జయిని, 4,నాసిక్, మేము 144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే మహా కుంభమేళలో స్నానం ఆచరించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

## చైతన్యపురి కోసగుండ్ల శివాలయంలో బిఆర్ఎస్ యువజన నాయకుడు శివప్రకాష్ ప్రత్యేక పూజలు







చైతన్యపురి/నగర నిజం : మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్ లక్ష్మి నరసింహస్వామి కాలనీలోని కోసగుండ్లలో కొలువై ఉన్న శివాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు శివ ప్రకాష్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ.. మహా శివరాత్రి అందరికీ శుభం కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాశెట్టి అజయ్, గంగబోనీ రవి యాదవ్, సుబ్బు, తరుణ్, గణేష్, వెంకటేష్, పవన్, గానీ, ఆసిఫ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళ అమృత స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉంది

### మహా కుంభమేళాలో బిజెపి సీనియర్ నాయకుడు మంచిర్యాల శ్రీరాములు, ముదిరాజ్ గరుగు రాజు ముదిరాజ్






మొయినాబాద్ ఫిబ్రవరి. 26 (నగరనిజం) :మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్ , గరుకు రాజు ముదిరాజ్ దర్శించుకున్నారు. ప్రయాగ్ రాజ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రక మహా కుంభమేళాను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభ మేళా చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు బుధవారం రాత్రి త్రివేణి సంగమంలో గంగా స్నానం ఆచరించారు. ఈ మేరకు గంగమ్మ తల్లికి హారతి పట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో మహా కుంభమేళాకు 60 కోట్లకు పైగా భక్త జనం రావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. మహా కుంభమేళాను దర్శించి పవిత్ర త్రివేణి సంగమం లో స్నానం చేయడం జీవితంలో మధురానుభూతిని మిగులుస్తుందని చెప్పారు.మహా కుంభమేళా అద్భుతమైన,. త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు ప్రయాగ్ రాజ్ త్రివేణీ సంగమ స్థలి వద్ద అమృత స్నానం ఆచరించారు బుధవారం కుంభమేళా ప్రాంగణానికి చేరుకున్న అనంతరం అందరూ కలిసి అరెయిల్ ఘాట్ నుంచి పడవలో గంగ, యమున, సరస్వతి కలిసే త్రివేణీ సంగమం వద్దకు వెళ్లారు. అక్కడ కుటుంబ సభ్యులతో కలిసి మంత్రోచ్చరణల నడుమ పుణ్య స్నానం ఆచరించారు అనంతరం వారు మాట్లాడుతూ మహా కుంభమేళా 4 ఏళ్లకు అర్ధ కుంభమేళా 6 ఏళ్లకుపూర్ణ కుంభమేళా 12 ఏళ్లకు మహా కుంభమేళా144 ఏళ్లకు 850 ఏళ్ల క్రితం ఆది శంకరాచార్యులు కుంభమేళాను ప్రారంభించారని దేశంలో 4చోట్ల మాత్రమే ఈ కుంభమేళా జరుగుతుందని 1 ప్రయాగ్ రాజ్,2 హరిద్వార్ 3 ఉజ్జయిని, 4,నాసిక్, మేము 144 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే మహా కుంభమేళలో స్నానం ఆచరించడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా బి.ఎన్.రెడ్డి డివిజన్‌లో భక్తి పారవశ్యం

### బి.ఎన్.రెడ్డి టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత కుటుంబ సభ్యులు బి.ఎన్.రెడ్డి డివిజన్‌లో ఉన్న ప్రముఖ సోమనాధ క్షేత్రాన్ని సందర్శించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు





బి.ఎన్.రెడ్డి డివిజన్ /నగరనిజం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బి.ఎన్.రెడ్డి టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత మరియు వారి కుటుంబ సభ్యులు బి.ఎన్.రెడ్డి డివిజన్‌లో ఉన్న ప్రముఖ సోమనాధ క్షేత్రాన్ని సందర్శించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహాదేవుని కృపతో ప్రజలందరికీ శాంతి, సంపదలు కలగాలని, ప్రతి ఇంటా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అయితే, ఈ విశేష పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. శివుని దర్శనార్థం భక్తులు పోటెత్తారు. ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, రుద్రపఠనం, భజనలతో ఆలయ పరిసరాలు పవిత్రంగా మారాయి. భక్తులు 'ఓం నమః శివాయ' నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కౌశిక్ మహర్షి గద్దె విజయ్ నేతని శాలువాతో సన్మానించి, వారి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ వేడుకలో భానుప్రియ, లాస్య, దిలీప్, చిన్న యాదవ్, విజయ్ తదితరులు పాల్గొని శివుని కృపను పొందారు. ఈ సందర్భంగా గద్దె విజయ్ నేత మాట్లాడుతూ, "భక్తుల విశ్వాసానికి ప్రతిబింబంగా మహాశివరాత్రి పండుగ మన హిందూ సాంప్రదాయంలో విశేషమైనది. శివుని అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి" అని ఆకాంక్షించారు. సమస్త భక్తులు సంతోషంగా పూజలు నిర్వహించి, ప్రసాదాలను స్వీకరించి, పరమశివుని అనుగ్రహాన్ని పొందుతూ ఆనందంగా గడిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.

## చంచల జయప్రదాస్, కల్పతరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శివరాత్రి వేడుకలు





నాగోల్ /నగర నిజం: చంచల జయప్రదాస్ కుటుంబ సభ్యులు, కల్పతరు ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కొత్త పేట్ డివిజన్ న్యూ నాగోల్ రోడ్ నెంబర్ 10 లోని అరోరా గ్యాతరింగ్ స్పేస్ లో మహాశివరాత్రి వేడుకలు బుధవారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా మృత్యుంజయ మంత్ర పటనం 11 రోజులు చేసామని, దాంతోపాటు శివరాత్రి పర్వదినాన బుధవారం నాడు 108 సార్లు మృత్యుంజయ మంత్రం చదివి మహా రుద్రాభిషేకం, శివపార్వతుల కళ్యాణం, శివలింగ ఆకారంతో దీపోత్సవం, ప్రదోషకాల సమయంలో విశేషమైన పూజలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇక్కడ ఇదేవిధంగా మహాశివరాత్రి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా భక్తులు, కాలనీవాసులు 200 మందికి పైగా పాల్గొన్నారని అన్నారు. ఇక్కడ అందరూ ఐక్యమత్యంతో చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆ పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



# నాగోల్ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున మరకత లింగస్వామి ఆలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు







నాగోల్ /నగర నిజం : నాగోల్ పరిధి మమత నగర్ బసవేశ్వర కాలనీలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున మరకత లింగ స్వామి ఆలయంలో శ్రీశైల మల్లికార్జున సమాజోత్తన ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నాడు శివరాత్రి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉదయం నుండి అభిషేకాలు, అర్చనలు, విశేషమైన పూజలు, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల రుద్రాభిషేకం, రుద్రాభిషేకం ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయం నిర్మించిన మొదటి సంవత్సరం శివరాత్రి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించామని అన్నారు. ఎంతో మహిమగల ఆలయం అని, ఎలాంటి కోరికలైన నెరవేరుతాయని అన్నారు. కాశీ మాదిరిగా ఈ ఆలయం ఉంటుందని, ఈ విధంగా రాతి ఆలయం ఎక్కడా లేదని అన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆ పరమశివుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు. ఆ శివయ్య దయ మాపై ఇలాగే ఉంటే ప్రతి సంవత్సరం ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటూ మహాశివరాత్రి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గుడి నిర్మించడానికి ఎల్లవేళలా కృషిచేసిన ఆలయ వ్యవస్థాపకులు వాలి బసవరాజ్ కుటుంబ సభ్యులు ఆ శివుడి ఆశీర్వాదాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల దృష్యా తమకు అన్ని విధాలుగా సహకరించిన నాగోల్ పోలీస్ అధికారులకు, ముఖ్యంగా సీఐ సూర్య నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వీర మల్లేశం, జనరల్ సెక్రెటరీ వాలి బసవరాజ్, కోశాధికారి జగదేవ్ వీరమట్టు, సహాయ కోశాధికారి కర్ణాకర్, మహిళా అధ్యక్షురాలు రుద్రమదేవి, కార్యవర్గ సభ్యులు అన్నపూర్ణ, నాగ భూషణం, శివ గౌడ్, విజయ్ శంకర్, పసారం శ్రీనివాస్, బద్రీనాథ్, ఆలి భద్రన్న, కాలనీవాసులు, ఇతర కాలనివాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిటీ సివిల్ కోర్టులో కొత్త బార్ అసోసియేషన్ భవనం ప్రారంభం








హైదరాబాద్ / నగరనిజం :నగరంలోని పురాని హవేలీలో ఉన్న సిటీ సివిల్ కోర్టులో ఆధునీకరించిన బార్ అసోసియేషన్ భవనాన్ని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు న్యాయ మూర్తులు జస్టిస్ జైపాల్, జస్టిస్ బి. విజయ సేనారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ ప్రారంబోత్సవంలో జస్టిస్ రేణుక యారా, జస్టిస్ నందికొండ నర్సింగరావు, ప్రస్తుత సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై. పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ సుజయ్‌పాల్ మాట్లాడుతూ... న్యాయవృత్తి ఒక గొప్ప సేవా వృత్తి అని, దీనిని ఎంచుకున్న ప్రతి న్యాయవాది న్యాయ సూత్రాలను పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. కొత్తగా న్యాయవృత్తిలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులు సీనియర్లను ఆదర్శంగా తీసుకోవాలని, న్యాయ వ్యవస్థలో నైతికత, నిజాయితీ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంటాయని గుర్తు చేశారు. అనంతరం ఆయన బార్ అసోసియేషన్ అధికారిక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఈ వెబ్‌సైట్ ద్వారా న్యాయవాదులకు అవసరమైన సమాచారం, న్యాయసంబంధిత నవీకరణలు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన బార్ అసోసియేషన్ భవనం ద్వారా న్యాయవాదులకు మెరుగైన వసతులు, వృత్తిగత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు



అందుబాటులోకి రానున్నాయని బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. న్యాయసేవలను మరింత సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు ఈ నూతన హాలు ఎంతో దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసచారి, వైస్ ప్రెసిడెంట్ కొత్తకాపు ప్రవీణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డి. హర్షవర్ధన్, జాయింట్ సెక్రటరీ రవిశంకర్ కాలనీ అధ్యక్షులు బర్క రాజేష్ కుమార్, లైబ్రరీ సెక్రటరీ వి. సుందాష్ కుమార్, ట్రెజరర్ టి. విశాల్ సింగ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఆర్. సైదిరెడ్డి, లేడీ రిప్రజెంట్ ఎస్. జస్వంత్ కౌర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె.అశోక్,కె.భానుచందర్, మహమ్మద్ బార్కాత్ అలీ, వాసా మధుసూదన్, వి. వినోద్ కుమార్, సరిత మిశ్రా, రాజు న్యాయవాదులు తదితరలు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి వేడుకల్లో ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు



వనస్థలిపురం, ఫిబ్రవరి 26/నగరనిజం : బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శివాలయం బి.యన్. రెడ్డి నగర్ ఫేస్ 3, దేవి పోచమ్మ దేవాలయం (ఫేస్ 1), సోమనాథ క్షేత్రాల్లో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, వనస్థలిపురం సిఐ శ్రీనివాస్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కుంట్లూర్ వెంకటేష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, “డివిజన్ ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భక్తుల సంక్షేమం కోసం ముమ్మందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని” తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, బి.యన్. రెడ్డి నగర్ ఫేస్ 1 అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మంగపతి రావు, శివాలయం కార్యదర్శి వివేకానంద రెడ్డి, వీరస్వామి గౌడ్, పెంటారెడ్డి, బిక్షపతి సేటు, మహిపాల్ రెడ్డి, కాశిరెడ్డి, చిన్నా యాదవ్, కౌశిక్, సురేష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, వినీల్, భార్గవ్ తేజ, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భజనలు, ప్రత్యేక అభిషేకాలతో శివునికి అర్చనలు నిర్వహించారు.

# మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



బడంగ్పేట్, ఫిబ్రవరి 26 (నగర నిజం): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ శివాలయం మరియు బడంగ్పేట్ కాశిబుగ్గ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి,నవారు మల్లారెడ్డి తదితరులు హాజరయ్యారు.అనంతరం అల్మాస్ గూడ పరిధిలోని వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు





బడంగ్‌పేట్, ఫిబ్రవరి 26 (నగర నిజం) : బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మరియు రామిడి వీర కర్ణ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు మరియు సరస్వతి శిశు మందిర్‌లో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందజేశారు.అందెల శ్రీరాములు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని, అలాగే తాము చదువుకున్న పాఠశాలకు భవిష్యత్తులో ఏదో ఒక విధంగా సేవలు అందించాలని కోరారు. జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ద్వారా, కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్ మరియు రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత, శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, బీజేవైఎం నాయకులు ప్రవీణ్ గౌడ్, సతీష్ నంద, అడికె రవితేజ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా అనాజ్ పూర్ శివాలయంలో భక్తి కార్యక్రమాలు

## గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తన సతీమణి లాస్య రెడ్డితో కలిసి పాల్గొని మహాదేవుని ఆశీస్సులు



అనాజ్‌పూర్/నగరనిజం: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అనాజ్‌పూర్ గ్రామంలోని శివాలయంలో భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శివలింగాభిషేకం, శ్రీశ్రీశ్రీ శివ పార్వతుల కళ్యాణం, మహా గణపతి హెూమం వైభవంగా సాగాయి. ఈ పవిత్ర కార్యాక్రమాలలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి తన సతీమణి లాస్య రెడ్డి తో కలిసి పాల్గొని మహాదేవుని ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో హాజరై శివుని కృపను పొందారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, “శివరాత్రి అనేది భక్తులందరికీ మహెూన్నతమైన పర్వదినం. ఈ శివలింగాభిషేకం, హెూమాలు శాంతి, సౌభాగ్యాలను ప్రసాదిస్తాయి. భక్తులందరికీ శివుని ఆశీస్సులు సదా లభించాలని ప్రార్థిస్తున్నాను” అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని శివుని దర్శించుకున్నారు. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి.

# మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హయత్ నగర్‌లోని శ్రీశ్రీశ్రీ వీరన్న గుట్ట భద్రకాళి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో

# ప్రత్యేక పూజలలో పాల్గొన్న బొమ్మలగుడి బీజేపీ కార్యాలయం ఇన్‌చార్జి గంట్ల ఎల్లారెడ్డి



హయత్ నగర్/నగరనిజం : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరన్న గుట్ట భద్రకాళి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బొమ్మలగుడి బీజేపీ కార్యాలయం ఇన్‌చార్జి గంట్ల ఎల్లారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం, లింగార్చన, మహానైవేద్యాలు సమర్పించారు.ఆలయ ప్రాంగణంలో భక్తుల నినాదాలతో భక్తిమయ వాతావరణం నెలకొంది. తెల్లవారు జాము నుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో పంచామృతాభిషేకం, లలితాసహస్రనామ పారాయణం, శివతాండవ స్తోత్రం పఠనం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు శివనామస్మరణ చేస్తూ దేవదేవుని కృపను పొందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గంట్ల ఎల్లారెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి శివభక్తులకు అత్యంత పవిత్రమైన రోజు అని, ఈ రోజున ఉపవాస దీక్షలు, జాగరణలు నిర్వహించడం విశేష ఫలితాలను అందిస్తుందని తెలిపారు. శివుని ఆశీస్సులు ప్రతి భక్తునికి లభించాలని ఆకాంక్షించారు.అలాగే, ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం అవసరమని, భవిష్యత్తులో మరిన్ని పూజా కార్యక్రమాలు, ఉత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రిని ఆచరించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE